www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం | 22 | సెప్టెంబర్ | 2026 | పేజీలు: 08

# పేదల దరికి ప్రగతి ఫలాలు

### పేదల సంక్షేమ ప్రభుత్వ లక్ష్యం
### అన్ని రంగాల్లో మెదక్ అభివృద్ధే లక్ష్యం
### నియోజకవర్గానికి భారీగా అభివృద్ధి నిధులు
### లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
### మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్, అక్షిత బ్యూరో :** మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు ..మిగతా 2లో

# స్వచ్ఛతకు తాళం?




### పరుగో పరుగు !
### కంపు కొడుతున్న టాయ్ లెట్లు
### పబ్లిక్ టాయిలెట్స్‌కు నిత్యం తాళం..
### స్వచ్ఛ సర్వేక్షన్ గాలికి
### నిధుల కొరత సాకుతో
### పట్టించుకోని దుండిగల్ సర్కిల్ అధికారులు..







**మేడ్చల్, అక్షిత బ్యూరో :** స్వచ్ఛతకు తాళం. కాల కృత్యాలకు ప్రజల పరుగులు. సిఎంసి దుండిగల్ సర్కిల్ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. స్వచ్ తెలంగాణ, స్వచ్ఛ సర్వేక్షన్ పేరుతో గత మున్సిపల్ పాలక మండలి లక్ష్యల రూపాయలు వెచ్చించి ఓక్కోక్క గ్రామానికి రెండు టాయిలెట్లు చొప్పున ఆరు గ్రామాలకు 12 టాయిలెట్లు నిర్మించడంతో కమీషన్ల కోసమే కాంట్రాక్ట్ పనులంటూ అప్పట్లో విమర్శలు వెల్లువెత్తాయి. పనులు పూర్తయ్యాక వాటి నిర్వహణను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారు. కొంత కాలం సాఫీగా సాగిన వాటి నిర్వహణ మున్సిపాలిటీని జిహెచ్‌ఎంసిలోకి విలీనం చేయడంతో పబ్లిక్ టాయిలెట్లకు నిత్యం తాళం జిహెచ్‌ఎంసి సిఎంసి దుండిగల్ సర్కిల్ అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రకటనలకే పరిమితం అవుతున్నాయంటూ విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. బస్ స్టాప్ లు, మార్కెట్ యార్డ్ లు, ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం చేపట్టడంతో నిర్వహణ లోపం ..మిగతా 2లో

## భూసేకరణ ప్రక్రియ
# వేగవంతం చేయాలి

### ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
### రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి




**వనపర్తి, అక్షిత ప్రతినిధి:** ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబందించి భూసేకరణ, భూ నిర్వాసితులకు పునరావాస కేంద్రాల ఏర్పాటు, భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందజేసేందుకు ప్రభుత్వం విడుదల చేసిన నిధులను యుద్ధ ప్రాతిప్రాతిపదికన ఖర్చు చేసి ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర నిటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. సోమవారం బి. సి సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో ..మిగతా 2లో

## అర్జీలను సత్వరమే
# పరిష్కరించాలి

### కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ ..మిగతా 2లో

# అర్జీలను పెండింగ్‌లో పెట్టొద్దు

### ప్రజావాణికి 84 ఫిర్యాదులు
### ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
### రెవెన్యూ శాఖకు 44, ఇతర శాఖలకు 40 వినతులు
### కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**రంగారెడ్డి, అక్షిత బ్యూరో:** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 84 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా ..మిగతా 2లో

## భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

కలిసి ఇరిగేషన్ ప్రాజెక్టుల భూ సేకరణ భూ నిర్వాసితులకు పునరావాస కేంద్రాల ఏర్పాటు, అటవీ భూముల పరిష్కారాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి వివరిస్తూ రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు విడుదల చేస్తామని జనవరి 2026 లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట మేరకు విడతలవారీగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని విడుదల చేసిన నిధులు కొంతమేరకే భూ నిర్వాసితులకు ఇవ్వడం, పునరావాస కేంద్రాల ఏర్పాటుకు ఖర్చు చేయడం జరిగిందని మిగిలిన చాలావరకు నిధులు కలెక్టర్ల ఖాతాల్లో జమ ఉన్నాయని, అందుకు గల కారణాలు ఏంటి అని కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ల ఖాతాలో ఉన్న నిధులను యుద్ధ ప్రాతిపదికన భూములు కోల్పోయిన రైతులకు అందజేసి భూసేకరణ చేపట్టాలని అదేవిధంగా భూ నిర్వాసితులకు పునరావాస కేంద్రాల ఏర్పాటు చేసి నిధులు ఖర్చు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ కలెక్టర్లు రైతులతో మాట్లాడి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు అదేవిధంగా రాబోయే యాసంగిలో సాగునీటికి చాలా ఇబ్బందులు ఉన్నాయని అందువల్ల రైతులు వరి పంట కాకుండా ఇతర ఆరుతడి పంటలు వేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి జిల్లాకు సంబంధించి భూసేకరణ, పునావాస కేంద్రాల ఏర్పాటుకు వనపర్తి జిల్లాకు 30 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగిందని, అందులో నుంచి ఇప్పటికే బంద్రాయిపాకుల వీరాంజనేయ బ్యాలెన్స్ రిజర్వాయర్ భూసేకరణ కొరకు 19.25 కోట్లు నిధులు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన 11.39 కోట్ల నిధులు భూసేకరణ నిమిత్తం రైతులతో మాట్లాడి అవార్డు పాస్ చేసి నిధులు ఖర్చు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అటవీశాఖ జిల్లా ఇంచార్జి అధికారి నవీన్ కుమార్ రెడ్డి, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ ఎన్. తిరుపతయ్య, పాలమూరు రంగారెడ్డి ఇరిగేషన్ ఎస్. ఈ విజయ భాస్కర్ రెడ్డి, ఎస్. ఈ చంద్ర శేఖర్, సెక్షన్ సూపరింటెండెంట్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతకు తాళం?




**మొదటి పేజీ తరువాయి...**

కారణంగా పరిసరాలు కంపుకొడుతుండడం ఆందోళనకరంగా మారాయి. సర్కిల్ అధికారులకు నిధులపై స్వేచ్ఛ లేకపోవడం పై అధికాలు కరుణిస్తే తప్ప స్వచ్ సర్వేక్షన్ కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రజల సౌకర్యార్థం నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లు నిత్యం తాళం వేసి దర్శనం ఇస్తున్నాయి. స్వచ్ సర్వేక్షన్ కార్యక్రమాలు ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా తయారయ్యాయి. నిత్యం రద్దీగా ఉండే దుండిగల్ బస్ స్టాప్,బహదూరపల్లి చౌరస్తా, గండిమైసమ్మ టాయిలెట్లు పరిసరాలు కంపుకొడుతూ అద్వాన్నంగా మారాయి. అధికారులు పరిశీలనకు వచ్చినపుడు మాత్రమే హడావుడి చేసే శానిటేషన్ అధికారాలు స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలను గాలికి వదిలేసారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి,మరుగుదొడ్లు మూత పడదంతో మహిళల పరిస్థితి దయనీయంగా మారింది.

**వాటర్ వసతి లేకపోవడమే కారణం..డీసీ**

మరుగుదొడ్ల నిర్వహణపై దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ డాక్టర్ వెంకట మణి కరణ్ ను వివరణ కోరగా వాటర్ వసతి కారణంగానే మరుగుదొడ్ల పనిచేయడం లేదన్నారు. సిబ్బంది కొరత కూడా ఒక కారణం అన్నాడు. కుత్బుల్లాపూర్ జోనల్ కమీషనర్ కు లెటర్ రాసామని మరుగుదొడ్ల నిర్వహణ త్వరలో గాడిలో పడుతుందని తెలిపాడు.

# పేదల దరికి ప్రగతి ఫలాలు

**మొదటి పేజీ తరువాయి...**



తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులను తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.సోమవారం మెదక్ పట్టణంలోని మంజీరా గార్డెన్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలకు రేషన్ కార్డు ఎంతో కీలకమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హత కల్పించే ముఖ్యమైన పత్రాల్లో ఇది ఒకటని అన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో నిర్లక్ష్యం జరిగిందని ఎమ్మెల్యే ఆరోపించారు. దీంతో అనేక మంది అర్హులైన పేద కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించి స్మార్ట్ రేషన్ కార్డులు అందించే ప్రక్రియను చేపట్టిందన్నారు.

సంక్షేమ పథకాల అమలులో అర్హత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు తీసుకురావడంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు.

రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్య, వైద్యం తదితర రంగాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు.

అభివృద్ధి.. సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత

ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమంతో పాటు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే మరోసారి స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు,మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్మార్ట్ రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి...**

అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారుల సమస్యలను సావధానంగా విన్నారు. ప్రతి సమస్యను జాగ్రత్తగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వారికి భరోసా ఇచ్చారు. అధికారులు ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా చదివి అర్థంచేసుకుని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణిలో మున్సిపల్, పంచాయతీరాజ్, నీటిపారుదల, జిల్లా సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాల శాఖ, భూ



సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, గిరిజన అభివృద్ధి శాఖ, విద్యుత్ శాఖ, విద్య, వైద్య ఆరోగ్యం , మైనింగ్, అటవీ, గ్రామీణ అభివృద్ధి, తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 132 వినతులను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, డి.ఆర్.ఓ ఎ. నిర్మల, జెడ్. పి. సి. ఈ.ఓ, ఇంచార్జి డి. పి. ఓ వెంకట రెడ్డి, డి.ఆర్.డి.ఓ నరసింహులు, గృహ నిర్మాణ శాఖ పి.డి ఉపేందర్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను పెండింగ్‌లో పెట్టొద్దు

**మొదటి పేజీ తరువాయి...**

కలెక్టర్ సి.నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి అందుతున్న ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత గడువు లోగా పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని



తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు చెందిన 44, ఇతర శాఖలకు చెందిన 40, మొత్తం 84 దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కిరణ్మయి , చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర కాలనీలో కన్నుల పండుగగా

# వినాయక నవరాత్రి ఉత్సవాలు

### అంగరంగ వైభవంగా సామూహిక కంకుమార్చన,అన్న ప్రసాద వితరణ



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ పట్టణం 8వ డివిజన్ ,అల్గునూరు పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ సముదాయ ప్రాంగణంలో శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలు శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా , కన్నుల పండువగా అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక మండపం వద్ద భక్తిశ్రద్ధలతో చేపట్టిన సామూహిక కుంకుమార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. అలాగే ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికిభక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. భక్తులందరూ భక్తిభావంతో స్వామివారి తీర్థప్రసాదాలను, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ సభ్యులు ప్రత్యేక చొరవ చూపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతిరోజూ వేద పండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, తిరునగిరి హర్షవర్ధన్ స్వామిల ఆధ్వర్యంలో గణనాధునికి విశిష్ట ప్రత్యేక పూజలు , అర్చనలు నిర్వహిస్తున్నారు. వినాయక ఉత్సవాల్లో కాలనీ వాసులు, భక్తులు ఉత్సాహంగాపాలుపంచుకుంటూ గణనాథుని కృపకు పాత్రులవుతున్నారు.ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ నిర్వాహక కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.ప్రశాంత్, సంతోష్ కుమార్, సాయికుమార్, అక్షయ్ కుమార్, కొత్తూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

### కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్



**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు,ప్రఖ్యాత తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతిని సోమవారం కొయ్యలగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్ పాల్గొని కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమం నుంచి మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ఆయన పాత్ర మరువలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు జల కోటేశ్వరరావు,గంజి వనజ కృష్ణ, మాచర్ల కృష్ణ, గడ్డం నర్సింహా, వడ్డేపల్లీ వెంకటేష్, రచ్చ ఉపేందర్, పొట్ట బత్తిని, వాసుదేవ వెంకటేశం,సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి...ఆరుగురు అరెస్ట్

### 26వేల రూపాయల నగదు,6 చరవాణీలు,6 ద్వి చక్రవాహనాలు, 106 ప్లే కార్డ్స్ స్వాధీనం



**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రం, మల్లికార్జున నగర్ కాలనీలోని ఓ ఇంటిలో కొంతమంది వ్యక్తులు డబ్బులు పణంగా పెట్టి పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేశారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు.. ఆదివారం రాత్రి పోలీసులకు అందిన విశ్వాసనీయ సమాచారం మేరకు సీఐ మన్మధకుమార్ ఆదేశాల మేరకు ఎస్సై అజయ్ భార్గవ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేశారు.ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 26 వేల రూపాయల నగదు, 6 చరవాణీలు,6 ద్విచక్ర వాహనాలు,106 ప్లే కార్డ్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పేకాట ఆడుతున్న రెడ్డ గోని మల్లేష్, రావుల లింగయ్య, నల్లంకి లింగస్వామి, దిండి రాఘవరెడ్డి, తీగల రమేష్,బొంగు రమేష్ లను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ మన్మధకుమార్ తెలిపారు.

# ప్రజల గొంతుక డా. సతీష్ యాదవ్‌కు ఘన సన్మానం



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు, హైదరాబాద్--రంగారెడ్డి జిల్లాల హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్ జన్మదినం సందర్భంగా ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని ఎస్ఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో పౌర సన్మానం నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన పలువురు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో ప్రజా సమస్యలపై పోరాడిన సతీష్ యాదవ్ ప్రస్తుతం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోనూ మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయడం అభినందనీయమన్నారు. ప్రజలకు జరిగే అన్యాయాలను ప్రశ్నిస్తూ, అఖిలపక్ష ఐక్యవేదికను విస్తరిస్తూ ప్రశ్నించే గొంతుకగా నిలవడం సంతోషకరమన్నారు. నీతి, నిజాయితీతో ప్రజల కోసం పనిచేయడం అగ్నిపరీక్ష లాంటిదని, దానిని సతీష్ యాదవ్ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంఆర్ అధ్యక్షుడు నర్సిరెడ్డి, రిటైర్డ్ రిజిస్ట్రార్ మల్లారెడ్డి, పిచ్చయ్య, రిటైర్డ్ ఆర్మీ అధికారి నాగభూషణం రావు, హుబ్లీ విశ్వనాథం, సత్యనారాయణరాజు, ఆత్మకూరు బద్రీనాథ్, రిటైర్డ్ ఎమ్మార్వో భాస్కర్‌రెడ్డి, యాదగిరి, టీఆర్‌పీ అధ్యక్షుడు విజయ్‌యాదవ్, జలంధర్, మారం మహేందర్, ప్రదీప్, జమ్ముల శ్రీనివాస్, విశ్వనాథ్, కృష్ణారావు, నాగేందర్, రామశర్మ, పేపర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిలోలిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ...

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు

### సర్పంచ్ నివేదిత రాజశేఖర్‌రావు...



**లోకేశ్వరం, సెప్టెంబర్ 21 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని బిలోలి గ్రామంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు సంక్షేమ ఫలాలు మరింత చేరువ చేసే లక్ష్యంతో సోమవారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ టి. నివేదిత రాజశేఖర్‌రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో, లబ్ధిదారులకు ఆమె స్వయంగా కొత్త కార్డులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందడంలో రేషన్ కార్డులే అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. నూతన కార్డుల జారీతో ఇకపై లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో నిత్యావసర సరుకులు, ప్రభుత్వ ధాన్యం సదుపాయాలు అందుతాయని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కడారి రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి బి. ప్రత్యూష, జీపీ ఓ మహేందర్, రేషన్ డీలర్ నర్సింగ్‌రావు, గ్రామ పెద్దలు, వీడీసీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు...


# గణనాథులను దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని..

### వివిధ గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు..



కాజిపేట్, అక్షిత ప్రతినిధి : గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సోమవారం నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్లలో ప్రతిష్ఠించిన గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నియోజకవర్గంలోని 54వ, 53వ, 58వ, 51వ మరియు 5వ డివిజన్లలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఎమ్మెల్యే సందర్శించారు. ఆయా మండపాల్లో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ నిర్వాహకులు, స్థానిక నాయకులు, యువత, భక్తులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.



ప్రతి గణేష్ మండపం వద్ద ఉత్సవ నిర్వాహకులతో ఎమ్మెల్యే మాట్లాడి ఉత్సవాల నిర్వహణ, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మండపాల వద్ద భద్రత, పారిశుద్ధ్యం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో కొనసాగాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తి భావాన్ని, ఐక్యతను పెంపొందించడంతో పాటు యువతలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగిస్తాయని అన్నారు. గణనాథుని ఆశీస్సులతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.

ఎమ్మెల్యే ఆయా గణేష్ మండపాలను సందర్శించిన సందర్భంగా స్థానిక నాయకులు, ఉత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యేని ప్రత్యేకంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.

## గణేష్ ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి, అక్షిత న్యూస్: సత్తుపల్లి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్రవెంకటవీరయ్య పలు గణేష్ మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీనివాస థియేటర్ రోడ్, బైపాస్ రోడ్, తుమ్మూరు రామారావు వీధి, జూపల్లి కంటి ఆసుపత్రి రోడ్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి గణనాథునికి పూజలు చేశారు.అనంతరం అంబేద్కర్ నగర్‌లో ముత్యాలమ్మ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.వినాయకుని ఆశీస్సులతో సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని సండ్ర వెంకట వీరయ్య ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడపవద్దు,సురక్షితంగా ప్రయాణించండి

### ట్రాఫిక్ ఎసిపి సత్యనారయణ



వరంగల్, అక్షిత బ్యూరో: రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన కల్పించడం మద్యం సేవించి వాహనాలు నడప వద్దని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో ట్రాఫిక్ ఎసిపి .సత్యనారయణ అన్నారు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన సుమారు 150 మంది వాహనదారులకు కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మద్యం సేవించి వాహనాలు నడిపితే కలిగే ప్రమాదాలు, ప్రాణనష్టంచట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించారు. మద్యం సేవించిన అనంతరం వాహనం నడపకుండా, డ్రైవర్‌తో పాటు ఇతర వాహనదారులు, ప్రయాణికులు పాదచారుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని పోలీసులు తెలిపారు. వాహనదారులు బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని, మైనర్ లను వాహనాలు నడుపుటకు అనుమతించవద్దని, ఒకవేళ మైనర్ లు వాహనం నడిపి పోలీసులకు పట్టుబడినట్లైతే వాహన యజమానులపై చట్టపరమైన చర్యలుంటాయని, వాహణదారులను విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమములో నవీన్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన వారు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సంజీవని 'సీఎంఆర్ఎఫ్'

### ఎమ్మెల్యే మందుల శామ్యూల్ ఆదేశాలతో చెక్కు పంపిణీ

### సీఎంఆర్ఎఫ్ నిధులు పేద కుటుంబాలకు కొండంత భరోసా

### తుంగతుర్తి ఎమ్మెల్యే ఆదేశాలతో తిరుమలగిరి 5వ వార్డులో చెక్కు అందజేసిన కౌన్సిలర్ యాదగిరి




తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి: తెలంగాణలో పేదల వైద్యానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, నిరుపేదలకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో దోహదపడుతోందని తిరుమలగిరి మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ తిరుమణి యాదగిరి అన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ ఆదేశాల మేరకు తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం 5వ వార్డులో లబ్ధిదారురాలైన దూలం రమాదేవికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును కౌన్సిలర్ తిరుమణి యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య ఖర్చులు భరించలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ఎమ్మెల్యే మందుల శామ్యూల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కొనియాడారు. వైద్యం కోసం అప్పులపాలవుతున్న పేదలను ఆదుకోవడంలో సీఎంఆర్ఎఫ్ నిధి సంజీవనిలా పనిచేస్తోందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చెక్కు అందుకున్న లబ్ధిదారురాలు రమాదేవి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే శామ్యూల్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలవల శివ, హరికృష్ణ, సోమన్నతో పాటు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్‌రెడ్డికి జగ్గారెడ్డి అభినందనలు

### నూతన డీసీసీ అధ్యక్షుడిని సన్మానించిన టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు



సంగారెడ్డి అక్షిత బ్యూరో: సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డితో కలిసి టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డిని సంగారెడ్డి పట్టణంలోని రామ్‌నగర్ రామమందిరంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డిని జగ్గారెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ నిర్మలా జగ్గారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా ఏడు సంవత్సరాలకు పైగా బాధ్యతలు నిర్వహించారని, ఆమె హయాంలో నిర్వహించిన పార్టీ కార్యక్రమాలకు మించి చంద్రశేఖర్‌రెడ్డి నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. నూతన డీసీసీ అధ్యక్షుడికి తన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ సూచనలకు అనుగుణంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తనను డీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేయడంలో సహకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నిర్మలా జగ్గారెడ్డి చూపిన మార్గంలో అందరినీ కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డిపై నమ్మకంతో డీసీసీ అధ్యక్షుడిగా నియమించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. చంద్రశేఖర్‌రెడ్డి ఎంపికకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ, జగ్గారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# అర్హుల ఎంపికలో అన్యాయమా..?

**పది కేంద్రాలకు ఎనిమిది మంది అభ్యర్థుల ప్రకటన.. రెండు కేంద్రాలు హోల్డ్‌లో**

**జంగేడు, గొర్లవీడు మీ సేవ కేంద్రాల ఫలితాలు ఎప్పుడంటూ ఆశావాహుల ప్రశ్న**

**పరీక్ష రాసిన అభ్యర్థుల వివరాలు వెబ్‌సైట్‌లో పెట్టకపోవడంపై సందేహాలు**

**మెరిట్ ఆధారంగా కాకుండా అందరికీ ఇంటర్వ్యూలా..?**

**రాజకీయ జోక్యం జరిగిందంటూ నిరుద్యోగుల ఆరోపణలు..**

**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కొత్త మీ సేవ కేంద్రాల నిర్వాహకుల ఎంపిక ప్రక్రియపై ఆశావాహుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో మొత్తం పది మీ సేవ కేంద్రాలకు ఎంపిక ప్రక్రియ చేపట్టగా, ఇప్పటివరకు ఎనిమిది కేంద్రాలకు సంబంధించిన అభ్యర్థుల వివరాలను ప్రకటించిన అధికారులు.. భూపాలపల్లి మండలంలోని జంగేడు, గొర్లవీడు కేంద్రాలకు సంబంధించిన ఫలితాలను మాత్రం ప్రకటించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ రెండు కేంద్రాలను హోల్డ్‌లో పెట్టడానికి కారణమేంటో అధికారులు స్పష్టత ఇవ్వాలని ఆశావాహులు కోరుతున్నారు.

### పరీక్ష పెట్టి.. అందరికీ ఇంటర్వ్యూలా?

మీ సేవ కేంద్రాల నిర్వాహకుల ఎంపిక కోసం పరీక్ష నిర్వహించిన అధికారులు..పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా మెరిట్ జాబితా రూపొందించి తదుపరి దశకు అర్హులను ఎంపిక చేయకుండా, దరఖాస్తు చేసుకున్న వారందరినీ ఇంటర్వ్యూలకు పిలవడంపై అభ్యర్థులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అసలు పరీక్ష నిర్వహించిన ఉద్దేశం ఏమిటి? పరీక్ష మార్కులకు ఎంపికలో ఎంత ప్రాధాన్యం ఇచ్చారు? ఇంటర్వ్యూకు అర్హత నిర్ణయించేందుకు ఏ ప్రమాణాలను అనుసరించారు? అనే ప్రశ్నలకు అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సి ఉందని వారు అంటున్నారు.

### వెబ్‌సైట్‌లో వివరాలు ఎందుకు లేవు?

ఇప్పటివరకు పరీక్ష రాసిన అభ్యర్థుల వివరాలు, పరీక్ష ఫలితాలు, మెరిట్ జాబితా తదితర సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచకపోవడంపైనా ఆశావాహులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పరీక్షలో ఎవరు ఎంత మార్కులు సాధించారు? ఎంతమందిని ఇంటర్వ్యూకు పిలిచారు? తుది ఎంపికకు ఏ ప్రమాణాలను పరిగణనలోకి తీసుకున్నారు? అనే విషయాలు బహిరంగంగా వెల్లడిస్తే ఎంపిక ప్రక్రియపై అనుమానాలు తొలగుతాయని వారు చెబుతున్నారు.

### పొంతనలేని సమాధానాలంటూ ఆరోపణలు

ఎంపిక ప్రక్రియపై వివరణ కోరినప్పుడు అధికారుల నుంచి స్పష్టమైన సమాచారం లభించడం లేదని కొందరు ఆశావాహులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా జంగేడు, గొర్లవీడు కేంద్రాల ఫలితాలు ఎందుకు నిలిపివేశారు? రెండు కేంద్రాలను హోల్డ్‌లో పెట్టడానికి కారణం ఏమిటి? ఎప్పుడు ఫలితాలు ప్రకటిస్తారు? అనే ప్రశ్నలకు స్పష్టత రావాల్సి ఉందని వారు అంటున్నారు.

### రాజకీయ జోక్యంపై ఆరోపణలు

మీ సేవ కేంద్రాల నిర్వాహకుల ఎంపికలో రాజకీయ జోక్యం జరిగిందని కొందరు ఆరోపిస్తు న్నారు. అయితే ఈ ఆరోపణలకు అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. ఎవరి సిఫారసులు పరిగణనలోకి తీసుకున్నారు? ఎంపికలో రాజకీయ, ఇతర ప్రభావాలకు అవకాశం లేకుండా నిబంధనల ప్రకారమే ప్రక్రియ జరిగిందా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

### కలెక్టర్ జోక్యం చేసుకోవాలని వినతి

తమకు సమాన అవకాశాలు కల్పించాలని, ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని నిరుద్యోగులు కోరుతున్నారు. పరీక్ష మార్కులు, మెరిట్ జాబితా, ఇంటర్వ్యూ మార్కులు, ఎంపికకు అనుసరించిన నిబంధనలు, ఎంపిక కమిటీ వివరాలు, జంగేడు--గొర్లవీడు కేంద్రాలను హోల్డ్‌లో పెట్టడానికి గల కారణాలు బహిర్గతం చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించి ఎంపిక ప్రక్రియను పరిశీలించి అర్హులైన నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరుతున్నారు..

# మహిళలు, బాలల హక్కులపై అవగాహన సదస్సు....!

**సేఫ్ టచ్--అన్‌సేఫ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన....**

**నిజామాబాద్, అక్షిత బ్యూరో:** జక్రాన్‌పల్లి మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో మహిళల హక్కులు, మహిళల సంరక్షణ, బాలల హక్కులు, సేఫ్ టచ్--అన్‌సేఫ్ టచ్ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు, బాలికలు తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు, బాలలపై జరిగే వేధింపులను గుర్తించి అప్రమత్తంగా ఉండేలా కార్యక్రమంలో అవగాహన కల్పించారు.

శక్తి సదన్ స్వధార్ హోమ్ సూపరింటెండెంట్ జ్యోత్స్న, జిల్లా బాలల సంరక్షణ విభాగానికి చెందిన జ్యోత్స్న దేవి, డీసీపియు కౌన్సిలర్ జమ్న, డీసీపీయు సోషల్ వర్కర్ సునీత, కేస్ వర్కర్ స్రవంతి తదితర సిబ్బంది ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.




ఈ సందర్భంగా మహిళలకు అందుబాటులో ఉన్న హక్కులు, రక్షణ వ్యవస్థలు, బాలల సంరక్షణకు సంబంధించిన అంశాలను వివరించారు. ముఖ్యంగా చిన్నారులు ఎదుర్కొనే అనుచిత స్పర్శలను గుర్తించడం, సేఫ్ టచ్--అన్‌సేఫ్ టచ్ మధ్య తేడాను తెలుసుకోవడం, ప్రమాదకర పరిస్థితుల్లో వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమానికి సికింద్రాపూర్ గ్రామ సర్పంచ్ అప్పల అరుణ్ కుమార్ హాజరయ్యారు. మహిళలు, బాలల రక్షణకు సంబంధించిన ఇలాంటి అవగాహన కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పేర్కొన్నారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందికి నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గుండ్ల పోచంపల్లి డివిజన్ కండ్లకోయ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 32 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఐ క్లీన్ సంస్థ సహకారం అందించింది. ఈ నిర్మాణ పనులకు సంబంధించి ఐ క్లీన్ సంస్థ డైరెక్టర్ శ్రీకాంత్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న ఐ క్లీన్ సంస్థకు స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ శ్రీకాంత్, సభ్యులు శ్రీరామ్, మండల విద్యాధికారి శంకరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ కలమ్మ, గుండ్లపోచంపల్లి మాజీ కౌన్సిలర్ అమరం మోహన్ రెడ్డి, స్థానిక నాయకులు క్రిష్ణ గౌడ్, కాంట్రాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** ఎల్లంపేట్ మున్సిపల్ పరిధి లోని వివిధ వార్డ్ లలో వినాయక నిమజ్జన ఏర్పాట్లను కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి తో కలిసి చైర్ పర్సన్ శ్రీదేవి రమేష్ పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులకు చైర్ పర్సన్ సూచించారు. గణేష్ నిమజ్జ నానికి వచ్చే మండప నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుమార్, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేశుని ఆశీస్సులతో లడ్డూ దక్కించుకున్న గడ్డంపల్లి గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్





**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** దిల్ రాజు గారి కార్యాలయంలో నిర్వహించిన గణేశ్ లడ్డూ వేలం పాటలో గడ్డంపల్లి గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్ 4 లక్షల 50 వేలు , లడ్డూను దక్కించుకున్నారు.ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ, గణనాథుని ఆశీస్సులు గడ్డంపల్లి గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గణపతి బప్పా మోరియా!

## అచ్చంపేట: వినాయకుడి లడ్డూను దక్కించుకున్న ముస్లిం యువకుడు



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** అచ్చంపేట పట్టణంలోని మహేంద్ర నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ వేలంపాట పలువురు మధ్య హోరాహోరిగా కొనసాగింది. కాలనీకి చెందిన ముస్లిం యువకుడు జహంగీర్ రూ. 22,116 లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. అనంతరం యూత్ సభ్యులు జహంగీర్ను శాలువాతో సన్మానించారు. ఈ ఘటన హిందు ముస్లింల ఐక్యతకు ప్రతిరూపంగా మారింది.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 19 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 19 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకంకలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడుసమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడంజరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటినిపరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## క్రమబద్ధమైన జీవనశైలితో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు




**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మండలం, లక్కారంలో 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు.కాలనీ లోని ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్య సలహాలు, సూచనలు అందించారు.

ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో యునాని మెడికల్ ఆఫీసర్ రోజీ మేరీ, ఫార్మసిస్ట్ సరిత, నేచురోపతి నిపుణురాలు అశ్విని, యోగ ఇన్‌స్ట్రక్టర్స్ ఝాన్సీ, సాత్విక్ పాల్గొని ప్రజలకు ఆరోగ్య సంరక్షణ, సహజ వైద్యం, యోగా మరియు ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ..వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స పొందడం కంటే ముందుగానే ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. నిత్య జీవితంలో యోగా, ప్రకృతి ఆధారిత ఆరోగ్య పద్ధతులు, సమతుల్య ఆహారం మరియు క్రమబద్ధమైన జీవనశైలిని పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు.

ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బిక్కు నాయక్ , గోపాల్ రెడ్డి, నారాయణరావు, నరసింహారెడ్డి మరియు స్థానిక ప్రజలు పాల్గొని వైద్యుల సలహాలు, సూచనలు పొందారు. ప్రజలకు ఆరోగ్య సేవలను అందించేందుకు ఇటువంటి ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# అక్షర సౌరభం.. అవధాన వేదికపై నిర్మల్ కవి ప్రస్థానం...

### హైదరాబాద్‌లో జరిగిన ప్రథమ శతావధానంలో విశిష్ట ప్రాశ్నికుడిగా డా. బి. వెంకట్

### ఉమ్మడి జిల్లా నుంచి ఒక్కరే ప్రాతినిధ్యం.. ప్రముఖుల చేతుల మీదుగా సన్మానం...



**నిర్మల్, సెప్టెంబర్ 21 అక్షిత ప్రతినిధి :** తెలుగు సాహిత్య వేదికలపై నిర్మల్ కీర్తి రెపరెపలాడింది. హైదరాబాద్ బేగంపేటలోని పుష్పగిరి మహా సంస్థానంలో నిర్వహించిన ప్రథమ శతావధానంలో నిర్మల్‌కు చెందిన ప్రముఖ పద్యకవి, సంస్కృత భాషా ప్రచార సమితి ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు డా. బి. వెంకట్,విశిష్ట ప్రాశ్నికుడిగా పాల్గొని అరుదైన గౌరవం అందుకున్నారు.

వినాయక నవరాత్రోత్సవాలు, పుష్పగిరి జగద్గురు మహాసంస్థానం పీఠాధీశ్వరుల చాతుర్మాస్య దీక్షా మహోత్సవాల సందర్భంగా ఈ శతావధాన



కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 100 మంది ప్రాశ్నికులు ఈ వేదికపై భాగస్వాములు కాగా.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ నుంచి డా. బి. వెంకట్ ఒక్కరే ప్రాతినిధ్యం వహించడం విశేషం.

**సంస్కృత భారతే ధ్యేయంగా..**

అవధానంలో భాగంగా 'దత్తపది' అంశంలో సంస్కృత భారతి, భారతీయ సంస్కృతికి సంబంధించిన లోతైన ప్రశ్నలను సంధించిన వెంకట్.. తన అసాధారణ సాహిత్య పరిజ్ఞానంతో సభను ఆకట్టుకున్నారు. ఈ శతావధానంలో భాగంగా ప్రాశ్నికులు 25 సమస్యాపూరణలు, 25 దత్తపదులు, 25 వర్ణనలు, 25 ఆశువులకు సంబంధించిన అంశాలపై తమ ప్రతిభను చాటుకున్నారు.

శతావధాని ఆముదాల మురళి సంచాలకత్వంలో, నల్లాన్ చక్రవర్తుల సాహిత్ ప్రథమ శతావధాన వేడుక అట్టహాసంగా ముగిసింది. పుష్పగిరి జగద్గురు మహాసంస్థానం పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీస్వామి, దర్శనం ప్రధాన సంపాదకులు మరుమాముల వెంకటరమణశర్మ, అవధాన విద్యా వికాస పరిషత్ వ్యవస్థాపకులు మరుమాముల దత్తాత్రేయశర్మ, గురుసహస్రావధాని డా. కడిమెళ్ల వరప్రసాద్, అచ్చ తెలుగు శతావధాని డా. పాలపర్తి శ్యామలనందప్రసాద్, ప్రముఖ సినీ నటుడు తనికెళ్ల భరణి, మహాసహస్రావధాని గరికపాటి నరసింహారావు తదితరుల చేతుల మీదుగా డా. వెంకట్ శతావధాన ప్రాశ్నిక సన్మానంతో పాటు ప్రతిభా పత్రాన్ని అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక ప్రవచకురాలు డా. అనంతలక్ష్మి, పుష్పగిరి ఆస్థాన కవులు, పలువురు ప్రముఖ సాహితీవేత్తలు పాల్గొని కవిని ఘనంగా అభినందించారు...

# ట్రాన్స్‌జెండర్ సమాజ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

### త్వరలో 'భారతీయ నవజీవన్ ట్రాన్స్‌జెండర్ మోర్చా' అధికారిక ప్రకటన

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** ట్రాన్స్‌జెండర్ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను గౌరవంతో, బాధ్యతతో గుర్తించి, వాటిపై ప్రజా అవగాహన కల్పించడంతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖలు, అధికారుల దృష్టికి చట్టబద్ధమైన మార్గాల్లో తీసుకెళ్లేందుకు 'భారతీయ నవజీవన్ ట్రాన్స్‌జెండర్ మోర్చా'ను ఏర్పాటు చేయనున్నట్లు భారతీయ నవజీవన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ శ్రీసన్ తెలిపారు.

ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు ఎదుర్కొంటున్న విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, నివాసం, ప్రభుత్వ పత్రాలు, సామాజిక భద్రత, కుటుంబ మరియు సామాజిక అంగీకారం, వివక్ష, భద్రత, సంక్షేమ పథకాలపై అవగాహన, ప్రజా జీవితంలో సమాన భాగస్వామ్యం వంటి అంశాలను మోర్చా ద్వారా విస్తృతంగా పరిశీలించనున్నట్లు ఆయన తెలిపారు.

"ఏ సమస్యనైనా ముందుగా తెలుసుకోవాలి. వాస్తవాలను పరిశీలించాలి. అవసరమైన పత్రాలు, ఆధారాలను సేకరించాలి. సంబంధిత అధికారి లేదా ప్రభుత్వ శాఖ పరిధిని గుర్తించాలి. ఆ తర్వాతే చట్టబద్ధమైన పరిష్కార మార్గాన్ని అనుసరించాలి" అని బండి శ్రీనివాస్ శ్రీ సన్ పేర్కొన్నారు.

ట్రాన్స్‌జెండర్ సమాజానికి సంబంధించిన సమస్యలను కేవలం ప్రచార అంశాలుగా కాకుండా,



వారి గౌరవాన్ని కాపాడుతూ వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని పరిష్కార మార్గాలను అన్వేషించడమే మోర్చా ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. సమస్యలను ఆధారాలతో పరిశీలించి, అవసరమైన సందర్భాల్లో సంబంధిత ప్రభుత్వ శాఖలు మరియు చట్టబద్ధ సంస్థల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని చెప్పారు.

రాష్ట్ర, జిల్లా మరియు అవసరమైన క్షేత్రస్థాయి స్థాయిలలో మోర్చా సంస్థాగత నిర్మాణాన్ని పార్టీ నియమావళికి అనుగుణంగా దశలవారీగా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

"గౌరవం " సమానత్వం " హక్కులు " అవకాశాలు "స్వావలంబన" అనే ఐదు ప్రధాన విలువలను ఆధారంగా చేసుకుని కార్యక్రమాలను రూపొందించనున్నట్లు తెలిపారు.

ట్రాన్స్‌జెండర్ సమాజ సమస్యలను ప్రజల దృష్టికి తీసుకురావడంలో ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సహకారం ఎంతో అవసరమని బండి శ్రీనివాస్ శ్రీ సన్ అన్నారు. వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రజల్లో అవగాహన కల్పించడంలో, బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా మిత్రులతో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు.


"ప్రజా సమస్యలకు పరిష్కారం కోసం ప్రజలు, అధికారులు, సామాజిక సంస్థలు మరియు మీడియా కలిసి పనిచేసినప్పుడే సమర్థవంతమైన ఫలితాలు సాధ్యమవుతాయి. ట్రాన్స్‌జెండర్ సమాజానికి గౌరవప్రదమైన, సమానమైన మరియు స్వావలంబనతో కూడిన జీవనానికి అవసరమైన అవకాశాలపై నిరంతరం పనిచేయడానికి మేము కృషి చేస్తాము." అని ఆయన పేర్కొన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులను వేగవంతం చేయాలి

**2026--27లో భూసేకరణకు రూ.6 వేల కోట్ల వరకు నిధులు**

**ఇప్పటికే రూ.2,550 కోట్లు విడుదల.. లబ్ధిదారులకు పరిహారం చేరేలా చర్యలు**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, పునరావాసం--పునరావాస పునరుద్ధరణ (ఆర్అండ్ఆర్) పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు పరిహారం చెల్లింపులను తక్షణమే పూర్తి చేసి, విడుదలైన నిధులు లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రాష్ట్రంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనుల పురోగతిపై సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సమావేశంలో పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ వివరించారు. ప్రాజెక్టుల వారీగా భూసేకరణ పురోగతి, పెండింగ్‌లో ఉన్న భూములు, పరిహారం చెల్లింపుల స్థితిగతులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అవార్డులు జారీ చేసిన భూములకు పరిహారం చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, అర్హులైన భూ నిర్వాసితులకు నిబంధనల ప్రకారం పరిహారం అందేలా జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. భూసేకరణకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించే దిశగా జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు.

నీటిపారుదల శాఖ, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ప్రాజెక్టుల పనులకు భూసేకరణ లేదా అటవీ సంబంధిత అంశాల కారణంగా జాప్యం ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

భూసేకరణ ప్రక్రియలో రైతులు, భూ నిర్వాసితులతో అధికారులు నేరుగా సంప్రదింపులు జరపాలని,వారి సమస్యలు, అభ్యంతరాలను నిబంధనల పరిధిలో పరిష్కరించి, భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు.

పరిహారం చెల్లింపులకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలించి, నిధులు విడుదలైన వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ అంశాలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ, ప్రతి వారం పురోగతిని సమీక్షించాలని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులకు అవసరమైన నిధులను పూర్తిస్థాయిలో సమకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. 2026--27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు మొత్తం రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు.

ఇప్పటికే రూ.1,050 కోట్లు, మరోసారి రూ.1,500 కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. విడుదలైన నిధులు లబ్ధిదారులకు చేరేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహించి పనులను వేగవంతం చేయాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులకు సంబంధించి సుమారు రూ.3,100 కోట్ల విలువైన పనులను గుర్తించగా, రూ.2,514 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. పరిహారం నేరుగా రైతులకు చేరేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధవి కలెక్టరేట్ సూపరిండెంట్ నారాయణ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**సీఎం రిలీఫ్ ఫండ్ పేదలు వినియోగించుకోవాలి**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

**ఆరుట్లలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**



**రంగా రెడ్డి అక్షిత బ్యూరో :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజాప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షకార్యదర్శులు నూకం బాలరాజు చిందం శ్రీశైలంల ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆరుట్ల గ్రామంలోని లబ్దిదారులకు ఇంటింటికి తిరిగి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కొరకు అనేక పథకాలు తీసుకొచ్చిందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,వార్డు సభ్యులు అనంగల్ల జగన్నాదం, ఎండి ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజుగౌడ్, దాసరమోని రమేష్,మానిపాటి వెంకటేష్, సుంకరి ప్రవీణ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ, మార లక్ష్మణ్, కంబాలపల్లి బుగ్గరాములు, కోరె బాబు, ఆరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగల పరమేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ రావుల నాగరాజు నాయకులు ఊదరి నర్సింహా, ఎన్నిదుల సురేష్, ఆర్ల శ్రీకాంత్,మాడపాకుల యాదగిరి, నూతనగంటి కృష్ణ, మంకు ప్రవీణ్, బత్తుల రాజు, ఎండి అశ్రఫ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేముల శ్రీనివాస్‌తో లోకేశ్వరం గౌడ కులస్తుల మర్యాదపూర్వక భేటీ...



**లోకేశ్వరం సెప్టెంబర్ 21 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా నూతన ఎక్సైజ్ సూపర్డెంట్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వేముల శ్రీనివాస్‌ను లోకేశ్వరం మండల శ్రీ కౌండిన్య గౌడ సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఆయనను పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఎక్సైజ్ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చూడాలని, విధుల్లో రాణించాలని వారు ఆకాంక్షించారు. తమను కలిసి అభినందనలు తెలిపిన లోకేశ్వరం మండల గౌడ సంఘం ప్రతినిధులకు ఎక్సైజ్ సూపర్డెంట్ వేముల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘ మండల అధ్యక్షులు స్వామి గౌడ్, గౌరవ అధ్యక్షులు రమేష్ గౌడ్,సంఘ సభ్యులు భూమాగౌడ్,నాగేష్ గౌడ్, హరిగౌడ్,నరేష్ గౌడ్, బామ్ని భూమా గౌడ్, సాగర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

## విచ్చల విడిగా గుడుంబా అమ్మకాలు...

**ధర్మారం, బోయిన్ పేట లో జోరుగా విక్రయాలు**

**మత్తుకు బానిస అవుతున్న యువకులు......**

**మామూళ్ల మత్తులో అబ్కారీ శాఖ అధికారులు..**

**కట్టడి చేసే వారే కరువైనారు .....**





**పెద్దపల్లి, అక్షిత ప్రతినిధి:** మంథని మండలంలో జోరుగా గుడుంబా అమ్మకాలు జరుగుతున్నాయి .అందులో ముఖ్యంగా ధర్మారం, బోయిన్ పేటలో విచ్చల విడిగా గుడుంబా విక్రయాలు జరుపుతున్నారు. దీంతో స్థానిక ప్రజలు యువకులు మత్తుకు బానిస అవుతున్నారు.గుడుంబా సేవిస్తూ... తమ ఆరోగ్యలను పాడుచేసుకుంటున్నారు.యువకులు అయితే తమ బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఎలా పాల లేకుండా అప్పులు చేసి మరి గుడుంబా కొనుక్కొని తాగుతున్నారు. దీంతో తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. అబ్కారీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే గ్రామాల్లో విచ్చల విడిగా గుడుంబా విక్రయాలు జరుపుతున్నారనీ స్థానిక ప్రజలు అంటున్నారు. అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో జోగుతున్నట్టు తెలుస్తోంది.కట్టడి చేసే వారే కరువైనారనీ ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. అబ్కారీ అధికారుల కార్యాలయం ఎక్కడుందో తెలియని పరిస్థితి మంథని లో నెలకొందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ఆధునిక హంగులతో చెనిగే చెరువు కట్ట నిర్మిస్తాం

**ఎలివేషన్ కారిడార్ కు నిధులు మంజూరు**

**దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

**ఎలివేషన్ కారిడార్, సంత బజారుకు భూమిపూజ**



వనపర్తి అక్షిత ప్రతినిధి : ఆధునిక హంగులతో చెనిగే చెరువు కట్ట నిర్మిస్తామని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలివేషన్ కారిడార్ కు నిధులు మంజూరు చేసిందని దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో చెనిగే చెరువు కట్ట ఎలివేషన్ కారిడార్, సంత బజార్ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యతితులుగా హాజరై భూమిపూజ చేశారు. అనంతరం అధికారులకు కాంట్రాక్టర్కు చెనిగే చెరువు కట్ట ఎలివేషన్ కారిడార్, సొంత బజార్ పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కొత్తకోట మున్సిపాలిటీని అన్ని విదాల అభివృద్ధి చెందడానికి కావాల్సిన నిధులు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నానని నియోజకవర్గంలో కొత్తకోటను ఆదర్శంగా తీర్చిదిద్దెందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు చెనిగే చెరువు కట్టను పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజల ప్రభుత్వంలో ప్రజాపాలన కొనసాగుతుందని తెలిపారు. ఎలివేటర్ కారిడర్ నిర్మిస్తే కొత్తకోటకు కొత్త అలంకరణ వస్తుందని పర్యాటకులు కూడా సందర్శిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మున్సిపల్ చైర్మన్ అరుణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ పల్లవి కృష్ణారెడ్డి, మదనాపురం మార్కెట్ యాడ్ మాజీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్,సీడీసీ చెర్మెన్ చంద్రమోహన్ రెడ్డి,వనపర్తి జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు బాబు, కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగరపు బీచ్ పల్లి యాదవ్, పట్టణ అధ్యక్షులు దేశీపెంటన్న యాదవ్ , కొత్తకోట మున్సిపల్ కౌన్సిలర్లు బోయజ్, సంజీవులు, బీమా చంద్రకాంత్, మురళి, కరాటే నభి ,హజ్మత్ ఖానం, సలీం ఖాన్, సుధా రామ్మోహన్ రెడ్డి, సుభాష్ కోఆప్షన్ సభ్యులు తయ్యబ్, హాఫీస్, కొండ రెడ్డి , కురుమూర్తి దేవస్థానం డైరెక్టర్లు రాచల తిరుపతి,శంకర్ అయ్యా, మాజీ కో ఆప్షన్ సభ్యులు మీషేక్, బాదం వెంకటేష్ మాసన్న,ముస్తఫా, రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చర్లపల్లి శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జేసీబీ రాములు, సంద వెంకటేష్, నరేందర్ సాగర్,మన్నెం, ముజీబ్,సాయి రెడ్డి, డోలు మన్నెం,సాయిల్ యాదవ్, శేఖర్, వెంకటేష్, శంకర్ యాదవ్,హనుమత్ యాదవ్, జనార్దన్ గౌడ్ యూత్ నాయకులు నవీన్ రెడ్డి, సాయినాథ్, దిలీప్ రెడ్డి, సోషల్ మీడియా కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



చౌటుప్పల్ /అక్షిత న్యూస్: చౌటుప్పల్ మండలం, చిన్న కొండూరు గ్రామంలో వినాయక నిమజ్జనాల కోసం ఏర్పాటు చేసిన బొమ్మల చెరువును సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్,చౌటుప్పల్ డీఎస్పీ పి. మధుసూదన్ రెడ్డి, సిఐ మన్మధకుమార్ లతో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వినాయక నిమజ్జ నాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టిన భద్రతా ఏర్పాట్లు, అవసరమైన మరమ్మతు పనులు, ఇతర మౌలిక సదుపాయాలను ఆయన పరిశీలించారు. గణేష్ నిమర్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రతిష్ట ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సీఐ జి. మన్మధ కుమార్ , మున్సిపాల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆర్ అండ్ బి శాఖ సిబ్బంది, వైద్య శాఖ సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి ఆధ్వర్యంలో ఘనంగా గణపతి హోమం



అక్షిత న్యూస్ హాలియా 21 సెప్టెంబర్ 26 : నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా మున్సిపాలిటీ పరిధిలో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో పేరూరు రోడ్ల ఏర్పాటుచేసినా గణేష్ మండపం వద్ద గణపతి హోమం ను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ హాలియా గ్రామం ఎల్లప్పుడు సుఖసంతోషా ఉండాలని ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ గణపతి హోమాన్ని భక్తులు పాల్గొని సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శివన్నారాయణ వచ్చు సతీష్ బచ్చు వెంకన్న పోలిశెట్టి మహేష్ సముద్రాల అరవింద్ పొట్టుముత్తు వెంకటేష్ బచ్చు విశ్వనాథం గందె మహేష్ నోముల మహేష్ కర్నాటి గురునాథం అంకి శెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట దర్గా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవం

**పాల్గొన్న సోమిడి గౌడ సంఘం అధ్యక్షుడు బొల్లికొండ యాదగిరి**



కాజిపేట్ , అక్షిత ప్రతినిది : వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట దర్గా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దర్గా పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా దర్గా కాజిపేట్ పాక్స్ డైరెక్టర్ గా నియమితులైన బుర్ర బాబురావుని సోమిడి గౌడ సంఘం అధ్యక్షులు బొల్లికొండ యాదగిరి గౌడ్ , బొల్లెపల్లి శేఖర్ గౌడ్, నాగపురి రాంకి గౌడ్, నాగపురి చైతన్యగౌడ్, బొల్లికొండ రవితేజ గౌడ్ కలసి బుర్ర బాబురావుని శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియజేయడం జరిగినది. అలాగే చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డిని కలిసి వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేయడం జరిగింది.

## ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి

**తాత్కాలిక విద్యుత్ వైర్లతో ప్రమాదకర పరిస్థితులు**

**ప్రజావాణి లో అధికారులకు స్థానికుల వినతి**



అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి: అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని పాత ఐసర్ బంక్ ఎదురుగా, గ్రానైట్ బండల డిపో వెనుక భాగంలో ఉన్న రెండు ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి శాశ్వత విద్యుత్ సరఫరా కల్పించాలని ఇందిరమ్మ లబ్ధిదారులు మండల కేంద్రం లోని సోమవారం జరిగిన ప్రజా వాణి కార్యక్రమం లో ఎంపీడీఓ హం దానికి వినతిపత్రం అందజేశారు.. రెండు ఇళ్లకు విద్యుత్ మీటర్లు ఉన్నప్పటికీ స్తంభాలు ఏర్పాటు చేయకపోవడంతో విద్యుత్ సరఫరా విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు.

ఒక ఇంటి యజమాని ప్రస్తుతం బొంగులతో తాత్కాలికంగా విద్యుత్ వైర్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్ వినియోగిస్తున్నారు. గాలులు, వర్షాల సమయంలో ఈ తాత్కాలిక ఏర్పాటు కూలిపోయే ప్రమాదం ఉండటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో ఇంటికి విద్యుత్ స్తంభం లేకపోవడంతో ఇప్పటివరకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు కాలేదని పేర్కొన్నారు. ఇళ్లలో చిన్నపిల్లలు, వృద్ధులు నివసిస్తున్న నేపథ్యంలో తాత్కాలిక విద్యుత్ వైర్ల వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రెండు, మూడు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ఇరు ఇళ్లకు శాశ్వత విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని వినతిపత్రం లో విజ్ఞప్తి చేశారు.

## చిరు ధాన్యాలతో సమృద్ధి పోషకాహారం

**ఇస్లాంపుర అంగన్వాడీలో ఎంఎంసి ఏర్పాటు**



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : ఐసీడీస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో సెప్టెంబర్ 9నుండి అక్టోబర్ 8 వ తేదీ వరకు పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సీడీపీఓ పి.వేణు గోపాల్ రావు ఆదేశానుసారం సోమవారం ఇస్లాంపురం సెక్టార్,సుభాష్ నగర్ – 2 అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎంసి కమిటీని ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు 3–6 సంవత్సరాల పిల్లల తల్లుల భాగస్వామ్యంతో ఏర్పాటు చేశారు. ప్రదర్శన స్టాల్ ల ద్వారా వివిధ రకాల ఆహార పదార్థాల ప్రాముఖ్యతను సూపర్వైజర్ కె.నాగమణి వివరించారు. అదేవిధంగా ప్రోటీన్ అధికంగా ఉండే ఆహార పదార్థాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం, ఆహార వైవిధ్యాన్ని తల్లులకు వివరించారు. అదేవిధంగా ధాన్యాలు, చిరుధాన్యాలు వాటి విశిష్టత గురించి, వాటిని తినడం వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించారు. టిహెచ్ఆర్ వంటకాలు, హెచ్సిఎం మెనూ, స్థానికంగా లభించినా ఆహార పదార్థాలతో తయారు చేసే ప్రాంతీయ వంటకాలను ప్రదర్శించారు. అలాగే పసుపు నారింజ రంగు కూరగాయలు పండ్లు, ఆకు కూరలు, వంట నూనెలు వాటి ప్రాముఖ్యత వాటి వలన పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులకు కలిగే లాభాలు వివరించారు. అదేవిధంగా ప్రీ–స్కూల్, ఇసీఇసి కార్యకలాపాలను గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చిన్నమ్మ, లత, నర్మద, హెల్పర్లు మంగమ్మ, విజయ, చంద్రకళ గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలు, తల్లులు, పెద్దలు పాల్గొన్నారు